## కథ

# ఆఖరి చిత్రం

చేనేత ఉత్సవాల సందర్భంగా ముగింపు ...క్రమంలో భాగంగా "ఫోటో ఎగ్జిబిషన్" ఏర్పాటు ... నిర్వాహకులు. "ప్రగతి పథంలో చేనేత" ... పట్టుగుడ్డ మీద ముద్దులొలికే అక్షరాలు ...టగా కొలువుతీరి ఆహుతులను ఆహ్వానిస్తు... గౌరవనీయులు, జౌళి శాఖామాత్యులు ...తులు పచ్చిపులుసు పీతాంబరంగారు దీని ...భకులు. వారు చేనేత యింట పుట్టి, చేనేత ... నేతగా ఎదిగి, వారి అభ్యున్నతికి అనేకసార్లు ...కమైన వ్యక్తి. వారే తగిన వారని పట్టుబట్టి మరి ...ించారు.

మంత్రిగారు తన అనుచరగణంతో, మంది ...లంతో తరలివచ్చి, రిబ్బను కత్తిరించి ...భోత్సవం చేశారు. లోపల పారచూసి ...దయ్యా, ఇక్కడ పొటోలు, గీటోలు యేమీలేవు. ... చేసినోళ్ళు గుడ్డలు ఆరేసుకున్నట్లు, రంగు ... కండవాలు ఈడినుంచి ఆడదాకా ఆరేసారు" ... మంత్రిగారు.

వ్యాఖ్యాత చక్రపాణి వినయంగా వంగి ఒక ...కరం చేసి, "మనది అనాదిగా వస్తున్న కుటీర ... గదా సార్. కనుక మిగతా వాటికి భిన్నం..., ...త్త విధానానికి నాంది పలుకుతూ, మననేత ...మ ప్రగతి చిత్రపటాన్ని రంగు రంగుల ...ళ్ళ మీద ప్రదర్శించారు సార్. ఇది చేనేత ...మల పనితనానికి, జీవన విధానానికి, ప్రభుత్వ ప్రోత్సాహానికి అద్దం పట్టిన ఎగ్జిబిషన్. ఒకసారి చూస్తే, మీరే ముక్కుమీద వేలేసుకుంటారు సార్." అన్నాడు.

"అవునయ్యా! ఇదేదో పద్ధతి బాగానే ఉన్నట్లుంది. పోటోలు అన్నిచోట్ల ఉంటాయి. చిత్రాల రూపంలో చూపడం ఒక ప్రగతే కదా. ప్రగతికి మారుపేరు మనశాఖ అని ఈ రూపంగా మీరు నిరూపించారు." అంటూ సంబరపడుతూ మొదటి చిత్రం దగ్గర నిలబడ్డారు 2'×2' అడుగుల రంగు రంగుల నేత గుడ్డలపై కొట్టొచ్చినట్లు కనపడే రంగులతో చిత్రించిన బొమ్మలు. భార్యాభర్తల మధ్య పొడుగాటి పడుగు. బుడుగులాంటి పిల్లోడు పడుగు క్రింద ఆడుకుంటున్నాడు.

"నడుముకు వెండి మొలతాడు, కాళ్ళకు గజ్జలు, మెడలో దండ అంతా బాలకృష్ణుడిలా ఉన్నాడీ పిల్లోడు" అన్నాడొకాయన.

పెద్దబొమ్మలు కూడ బాగానె ఉన్నాయి. బెత్తెడు అంచు ముతకచీర, మోచేతుల దాకా ఎంకె తొడిగి మొగుడి వైపు మురిపెంగా చూస్తూ భార్య, పేటంచు పంచ, పొడుగు చేతుల చొక్కా తొడిగి పెళ్ళాం వైపు తుంటరి చూపులు చూస్తున్న భర్త-ఇద్దరు బాగానే ఉన్నారు" అన్నాడు మరొకాయన.

"బలే చెప్పావయ్యా! చక్కని సంసారం, సుఖాలకు నిలయం అన్నట్లుంది చిత్రం" సంబర పడుతూ అన్నారు మంత్రిగారు.

చక్రపాణి అందుకున్నాడు. "అవును సార్- కదురు, కవ్వం ఆడితే కరువుండదు-అనేవాళ్ళు పూర్వం. తండిగింజలతో పాటు స్వయంగా పత్తిని కూడ పండించి, తీరిక సమయాల్లో రాటాల మీద వడికి నేత గాళ్ళకిచ్చేవాళ్ళు. పంచెలు, చొక్కాలు, చీరలు, రవికెలు ఒకటేమిటి అన్నీ ముతక బట్టలే, పిల్లా పెద్ద తేడా లేకుండ వంటినిండ బట్ట, కడుపు నిండ తిండి ఉన్నకాలం. నేతగాళ్ళకు చేతినిండా పని, ఇంటినిండా గింజలు. చీకు చింతా లేని కుటుంబాలు, చింతల్లేని సంసారాన్ని గురించి తెలిపే చిత్రమిది.

అక్కడున్న వారి మనసులు ఒకసారి పాత కాలంలోకి వెళ్ళి షికారు చేసి వచ్చాయి.

రెండో చిత్రం దగ్గరకు వెళ్ళారు. మగ్గం దగ్గర ఉత్సాహంగా కూర్చున్న నవయువకుడు. మంచాల మీద ఇద్దరు ముసిలోళ్ళు. ఇదీ చిత్రం.

"అసలేందయ్యా దీనికత?" మంత్రిగారు అడిగారు.

"తల్లిదండ్రులు మంచమెక్కినా, కొడుకు తండ్రి వృత్తిని స్వీకరించాడని, అగ్గిపెట్టెలో ఆరడుగుల చీరను పెట్టిన నేతగాడికి వారసుడిగా నిలబడ్డాడని, సమాజంలో సగౌరవంగా బతకడానికి తగిన ఆర్థికశక్తి ఆనాటి నేతగాళ్ళకుందని ఈ చిత్రం చెప్తుంది." చక్రపాణి వివరణకు అందరు సంతోషంగా తలలూపారు.

మూడవచిత్రం అందరిని ముగ్ధుల్ని చేసింది కొడెకారు కోర్కెలను గుర్తుకు తెచ్చే చిత్రం. దండ లేసుకున్న పెండ్లి జంట, పక్కన పూల తోరణాలతో పట్టె మంచం. మిసమిసలాడుతున్న పడుచు జంట కోరచూపులు, కొంటె చూపులతో కోర్కెల సామ్రాజ్యానికి పట్టం గట్టున్న తొలి సంబరం.

మంత్రిగారు ముందుకెళ్ళి పరకాయించి చూశారు. బొమ్మల కింద బసవయ్య, భాగ్యలక్ష్మి అని చదివి 'ముచ్చటైన జంట' అన్నారు. మంత్రిగారికి తన సొంత పెళ్ళి గుర్తుకు వచ్చిందేమో ముసిముసిగా నవ్వుకున్నారు.

చక్రపాణి చివరగా వివరణ యిచ్చాడు. "వృత్తిపని వాండ్ల జీవితాలలో వసంతం వచ్చిందని

పిడుగు పాపిరెడ్డి

తెలిపే చిత్రం. కూడు పెట్టే రైతన్నా, గుడ్డ యిచ్చే నేతన్నా వంచనకు గురికాకుండా బతుకుతుంటే దేశం సౌభాగ్యవంతమవుతుంది. ఈ సత్యాన్ని తెలుపుతూ ఆత్మవిశ్వాసంతో దాంపత్య జీవితంలోకి అడుగు పెడుతున్న చిత్రమిది."

పెళ్ళినాటి సంబరాలను గుర్తుచేసుకుంటూ నాల్గవచిత్రం దగ్గరకు వెళ్ళారు. ఇది చాలా చిత్రంగా ఉంది. సగం శరీరం మగ్గం గుంతలో, మిగతా సగం శరీరం పైన. నెత్తిమీద దూరంగా ఆకాశంలో మూడు గద్దలు ఎగురుతున్నాయి. వాటి మీద దరిద్రం, దళారి, బోగస్ సొసైటీలు ఉన్నాయి.

సందిగ్ధంగా చూస్తున్న వారందరికి చక్రపాణి వివరించాడు. "నేతగాళ్ళ జీవితాల్లోకి చీకటి తెరలు దిగుతున్నాయి. ఇంటిల్లపాది చెమటోడ్చి శ్రమించినా వెలుగురేఖ కన్పించడం లేదు. సగం శరీరం ఎటూ గుంతలోనే ఉంది. మిగతా శరీరాన్ని అదును దొరికినప్పుడల్లా కొద్ది కొద్దిగా తింటున్నాయి దళారీలు, సొసైటీలు అనే రాబందులు." మంత్రిగారి ముఖం చూచి "ప్రభుత్వమెంత ప్రోత్సాహమిచ్చినా ఈ దళారి వ్యవస్థ, బినామీ సొసైటీల ధృతరాష్ట్ర కౌగిలి నుండి తప్పించుకోలేకపోతున్నారు. అందుకే వీరినెత్తిన దరిద్రం తాండవమాడుతుంది."

తర్వాత చిత్రం యేమిటో అన్నట్లు ఆత్రంగా వెళ్ళారు. ఇది ఇంకా విచిత్రంగా ఉంది. ఒక యువనాయకుడు-ముందువైపు మానవత్వం రూపు దాల్చిన మంచి మనిషి ముఖం వెనుక వైపు జూలు విదిల్చి కోరలు చాచిన సింహపుతల-

"ఇదేందయ్యా? నరసింహావతారంలా ఉందే' అన్నారు మంత్రిగారు మందహాసం చేస్తూ.

యువకుని బొమ్మకు ముందు బసవయ్య అనే బొమ్మ, వెనుక దళారి అనే బొమ్మ ఉంది. యువకుడి కుడి చెయ్యి బసవయ్య తల మీద, ఎడమచేయి వెనుకున్న దళారి కుడి చేతిలో ఉంది.

'బాగుందయ్యా ఈ చిత్రం! ఈ యువ నాయకుడెవరోగాని ముందున్న బసవయ్య నెత్తిమీద భస్మాసుర హస్తం పెట్టి, వాళ్ళ బతుకులను వెనకున్న దళారికి అప్పగిస్తున్నాడు. ప్రస్తుత పరిస్థితికి అద్దం పట్టినట్లుగా ఉంది ఈ చిత్రం" అన్నాడు, ఈ మధ్యనే ప్రతిపక్షంలో చేరిన ప్రభుత్వ పక్షి ఆయన.

"ప్రస్తుత పరిస్థితే కాదు, చాలా సంవత్సరాల నుండి ఇదే స్థితి. ఇంటిల్లపాది కష్టం చేసి నాలుగు రోజులకు ఒక చీరనేస్తే, కూలి కింద నాలుగు వందలివ్వాలంటె కష్టం. అదే చీరను మార్కెట్లో నాలుగువేలకు అమ్ముతారు. ధర్మవరం పట్టుచీర 4 వేలైతే కంచి పట్టుచీర లేబుల్ వేసి 15 వేలనుండి 30 వేల వరకు అమ్ముతారు. సొమ్ముచేసుకొనే వాడే కాని, శ్రమ పడ్డ నేతగాడిని కూలీ విషయం పట్టించు కొనేవాడే ఉండడు. ఈ రాబందుల నుండి రక్షించే నాధుడెవరా అని గజేంద్రునిలా నేతకార్మికుడు వాపోతున్నాడు కాని ఏ జగన్నాథుడు దిగి రావడం లేదు. ఒకవేళ వచ్చినా ఆయన రక్షించేది "మకరి" నేగాని "కరి" కాదు.

చక్రపాణి వాక్ప్రవాహం సాగిపోతుంటే శ్రోతలు మంత్రం వేసినట్లు వింటూ ఉన్నారు.

భారంగా తర్వాతిచిత్రం దగ్గరకు కదిలారు. బక్కచిక్కిన రెండు ముసలి బొమ్మలు ఆర్తిగా చేతులు చాపి నిల్చున్నాయి. ఒక యువకుడు చేతులూపు కుంటూ నిర్లక్ష్యంగా వెళ్తున్నాడు. ఆ బొమ్మ కింద - చచ్చినా మగ్గం గుంతలో దిగను - అని వ్రాసి ఉంది. మరొక పిల్లవాడి బొమ్మ సిమెంటు బొచ్చపైన వేసుకొని పడిపోయి ఉంది. దీని భావమేమిటి అన్నట్లు చక్రపాణి వైపు చూచారు.

"ఆ యువకుడు తండ్రి దౌర్భాగ్యం చూసి, కులవృత్తికి ఒక దండం పెట్టి, బతుకుబాట వెతు క్కుంటూ వెళ్లిపోతున్న పెద్ద కొడుకు. ఈ పిల్లవాడు కట్టుబడి మేస్త్రీ కింద కూలీ పనికి వెళ్ళి మూడో అంతస్తు నుండి సిమెంటు బొచ్చతో పాటు ముందుకు పడి చచ్చిన రెండో కొడుకు. ఇద్దరు కొడుకులు వెళ్లిపోగా ఆదరువు కోసం చేతులు చాపిన మూగ జీవులు ఆ రెండు పెద్దబొమ్మలు"

బాలకృష్ణుడుగా ఉండిన బసవయ్య బతుకెంత బాధకరంగా తయారైంది! విషాద వదనాలతో తర్వాతి చిత్రం వద్దకు కదిలారు.

పక్కవాడి చెయ్యి పట్టుకొని వెళ్తున్న పడుచు పిల్ల బొమ్మది. వెనుకగా తల దించుకొని కుమిలి పోతున్నట్లున్న రెండు బొమ్మలు. అడగకుండానే దీని అర్థం చెప్పాడు చక్రపాణి.

ఆ అమ్మాయి బసవయ్య కూతురు. కట్నం ఇవ్వలేక ముసలివాడికి కట్టబెట్టే, వాడు కాలం దీరి వెళ్లిపోయాడు. పుట్టిల్లు చేరిన విధవ కూతురు తల్లిదండ్రుల అవస్థ చూసి తను వాళ్లకు భారం కాకూడదని పక్కనున్న ఫకీరు సాయబుతో లేచి పోయింది. ఏడ్వడానికి కన్నీరు లేక తలదించుకొని కుమిలిపోతున్న తల్లిదండ్రులు ఈ బొమ్మలు.

"అయినా ఇంత యిదిగా ఉందంటావా పరిస్థితి" చప్పరించారు మంత్రిగారు, అంతా అతిశయోక్తి అన్నట్టు.

# ఇది న్యాయమా

వై.కె.మూర్తి

పువ్వులు విరబూశాయి
నీ నవ్వులతో...
వెన్నెల వెలుగై మెరుస్తోంది
నీ అలికిడితో
కెరటాలు ఒడ్డుకు చేరుకున్నాయి
నీ నడకలతో...
కోయిల గొంతు సవరించుకుంటోంది
నీ పాటలతో...
చీకటి తప్పుకుంటోంది
నీ మాటలతో
మనసు అహ్లాదమై పోతోంది
నీ స్మరణతో...
ఇది కలకాలం
ఉండాలని...
నీతో ప్రతిరోజూ
గడపాలనీ...
అనుకుంటూ...
మంచులా మెరిసి మాయమయ్యే నీకు...

"మీకు తెలియందేముంది సార్! మిల్లు
(స్త్రాలతో పోటీబడి నేతగుడ్డ నిలబడగలుగుతుందా? ంథటిక్ దారం చవక కావడం, యంత్రాలతో యడం కనుక తక్కువకాలంలో ఎక్కువ ఉత్పత్తి వుతుంది. నాణ్యత ఎక్కువ, దర తక్కువ. జనం ప్ అండ్ బెస్ట్ వైపు వెళ్తున్నారు గాని కావాలని ష్టాలు నష్టాలు కొని తెచ్చుకోరుగదా. అరటి పండు ొలిచి చేతిలో పెట్టినట్లు విడమర్చి చెప్పాడొక ాట్‌వాలా.

చక్రపాణికి కడుపులో దేవినట్లయింది. "నేత ుడ్డ మన జాతి చిహ్నం. చేనేత మన దేశ ఖ్యాతికి ంకేతం. పురిటి మంచం నుండి కాటికి వెళ్లే ాడెదాకా మనకు తోడుగా ఉండి, మానం, భిమానం కాపాడే ఆత్మబంధువు నేతగుడ్డ. ఖరీదు ెక్కువని, నాణ్యత తక్కువని జాతి గౌరవాన్ని దలుకుంటామా! ఇంతెందుకు కాకి పిల్లలాంటి నీ ొడుకును కాదని హంస పిల్లలాంటి పక్క పిల్లవాన్ని ృదయానికి హత్తుకుంటావా? నీ కొడుకు ారుబొమ్మలా ఉన్నా వాడి ముఖంలో ఎన్ని అందాలు ూస్తావో, ఎంత ఆనందపడ్తావో! ఎందుకని? వాడు ) రక్తం, నీ మజ్జ, అందుకే వాడెట్లున్నా నీకంత ేమ, మమకారం. ఇదీ అంతే. చేనేత వస్త్రంలోని ్మైక జీవన సౌందర్యాన్ని ఆస్వాదించే సహృదయత ుంటే, మిల్లు బట్టల జోలికి వెళ్ళలేవు. నేతగుడ్డలు ట్టుకొని, చేనేతకు ఊతకర్రగా నిలబడి జాతి ౌరవాన్ని కాపాడుతావు".

చక్రపాణి స్వచ్ఛమైన భావాలు శ్రోతల ంతరంగాలను కదిలించాయి. నేత గుడ్డ పట్ల జాతి ాధ్యతను గుర్తుచేశాయి.

"అవును నిజమే. ఆనాడు గాంధీగారి ఖాదీ ద్యమం ఉధృతంగా సాగుతున్నప్పుడు కస్తూరిబా ురించి ఒక కథ చెప్పేవారు. ఖాదీచీర కట్టుకోమ్మా- ని ఒకావిడను కోరితే-అంత బరువు మోయలేనమ్మా అందిట ఆవిడ. 'మరి అంత బరువైన మొగుణ్ని ోజూ ఎలా మోస్తున్నావు?' అందిట కస్తూరిబాయి. ుసలాయన చెప్పిన ఆ కథ విని అందరు ఫక్కున వ్వారు.

ఆ తర్వాతి చిత్రం చూసేసరికి ఆ నవ్వు ాయమైంది. మంచం పట్టిన భాగ్యలక్ష్మి, ఆశ వదిలి ాళ్ళు కట్టిన కూర్చున్న బసవయ్య. మేఘావృత్తమైన కాశంలా చూచేవారి హృదయాలు వేదనా భరిత య్యాయి.

"ప్రగతిపథం అంటూ కట్టుకథలు, కన్నీటి త్రాలు చూపిస్తున్నావేందయ్యా?" అన్నారు మంత్రి గారు కొంత బాధగా, కొంత నిష్ఠూరంగా.

"లేదు సార్. ఇది కన్నీటి కథే గాని కట్టు కథ కాదు. ఇది బసవయ్య వాస్తవిక జీవిత గాథ. ఇది పురోగతో, తిరోగతోగాని ప్రస్తుతమున్న పరిస్థితి మాత్రం ఇదే. వెన్నలాంటి గుండె, మంచుగడ్డలాంటి మనసు ఉండాలిగాని, ఇవి మన హృదయాలను కరిగించి వేస్తాయి.

"అయిపోయిందిగా, ఇక వెళ్దాం" అన్నారు మంత్రిగారు.

"ఆగండాగండి. ఆఖరి చిత్రముంది. అది చూడండి కథ పూర్తికాదు." అంటూ పక్కగదిలోకి దారితీశాడు చక్రపాణి.

అక్కడ చిత్రం లేదు. చితికిపోయిన మనిషి గోడకానుకొని కూర్చోబెట్టిన చిత్రంలా ఉన్నాడు. ఎముకల గూడులో ఎక్కడో మిణుకు మిణుకు మంటున్న దీపంలా ఉంది ప్రాణం.

మంత్రిగారు ఆశ్చర్యంగా "ఇది చిత్రం కాదయ్యా, మనిషే. ఈ మనిషే చిత్రమాయేంటి?" అంటూ దగ్గరకు వెళ్లి పరిశీలనగా చూశాడు.

ఆయన అంతరాంతరాల్లో ఎక్కడో, ఏవేవో బిందువులు కదిలి రేఖలుగా మారి ఒక రూపంగా ఏర్పడింది.

"నీవు భూషయ్యవు కదూ!" అన్నారు.

"అవును, బసయ్యనే బూసేయ్యను. నీ మాటలు విని బతుకుమీద నమ్మకం పెంచుకున్నా. నేనేకాదు ఎంతోమంది-మనకులపోడు, రాజకీయా ల్లోకి వచ్చాడు, మనలను రచ్చిస్తాడనుకున్నారు. కాని మా నమ్మకం కుక్కలు చించిన విస్తరైంది. చచ్చేమందు నా భార్య ఒకమాట తీసుకుంది. నువ్వుమాత్రం సావొద్దు. నవ్వు బతికి మాసావులకు కారణాలు చెప్పు. ఏ ఒక్క మనసు కరిగినా మా సావులు సార్థక మైతాయి." ఒక్కొక్క మాట ఒత్తి పలుకుతూ బహు కష్టంమీద చెప్పాడు భూషయ్య.

అందరు స్తబ్దంగా నిలబడిపోయారు. కొందరి కనుకొలుకుల్లో నీళ్లు నిలిచాయి. మందమైన చర్మాలు గూడ చెమ్మగిల్లాయి. స్మశాన వైర్యాగ్యం, నిర్జీవ నిశ్శబ్దం అంతటా అలుముకుంది. విషాద వదనంతో మంత్రిగారు ఒంటరిగానే బయటకు వచ్చి కారు వేసుకొని వేగంగా వెళ్లిపోయారు.

మంత్రిగారు పశ్చాత్తాపపడి ప్రపంచానికి దూరంగా పారిపోతున్నారో లేక మరలా ఒకసారి పునరంకితమవడానికి వెళ్తున్నారో తెలియదు.

# నానీలు

## ఆర్.కె.కటారి

1. రచయిత
ప్లాటుకోసం పడే పాట్లు
పురిటి నొప్పులను
పోలినవి!

2. ఇండియాలో
ఇంద్రభవనంలో ఐనా
ఈగలు
దోమల బాధ తప్పదు!

3. శారీరక బాధ
మర్చిపోవటానికి
కవితలల్లటమూ
ఒక సాధనమే!

4. 'అన్నీ కాకి లెక్కలే!'
రౌతు మెత్తనైతే
గుర్రం
మూడు కాళ్ళమీద నడవదా?

5. ఒక పతి
సతితో సరసం
కుక్క మీ అక్క!
పిల్లి మీ చెల్లి! - అని

6. మూలవిరాట్టుకే మొక్కి
ప్రాంగణంలోని
ప్రతిరూపాలకి కూడ
మొక్కనేల?

7. కాలం మారింది
తెగింపు కలిగింది
అమ్మ పెట్టకపోతే
అడుక్కుతింటారు!